neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

## పేదలకు కంటి సమస్య లేకుండా చూస్తా

## కాంట్రాక్టుల కోసమే కాలేశ్వరం కట్టిండ్రు

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, ఆగస్టు 3:**

రాబోయే కాలంలో పేద ప్రజలకు.కంటి సమస్య లేకుండా చేయడానికి కంటి ఆసుపత్రిని నిర్మిస్తామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.ఆదివారం చండూరు మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫినిక్స్ ఫౌండేషన్, శంకరా కంటి హాస్పటల్ సౌజన్యంతో 6వ,విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వైద్య శిబిరం అనేది రాజకీయాలతో సంబంధం లేదని, ప్రతి నిరుపేద కంటి సమస్యలతో బాధపడకుండా ఉండాలనే గత ఆరు నెలలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల్లో రేషన్ అవసరం ఉన్నవారికి హైదరాబాద్ పంపించి ఆపరేషన్లు చేస్తున్నామని ఇప్పటివరకు ఐదు విడతలుగా నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 853 మందికి ఆపరేషన్లు చేయించామని తెలిపారు. ఇక్కడ కంటి హాస్పిటల్ నిర్మిస్తే, మునుగోడు తో పాటు, నకిరేకల్, నల్గొండ నియోజకవర్గ ప్రజలు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించుకోవచ్చనే,ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన చెప్పారు.డబ్బుల కోసం కాంట్రాక్టర్ల కోసం నిర్మించింది కాలేశ్వరం అని, గత ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆయన అన్నారు. గొర్రెల స్కామ్, లిక్కర్ మాఫియా, గ్రానైట్ మాఫియా, ఇసుక మాఫియా, భూమాఫియాలకు పాల్పడినవారిని ఎంతటి వారినైనా శిక్షించాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు.కాలేశ్వరంలో డిజైన్ లోపం, అశ్రద్ధ నిర్లక్ష్యం వలన అవినీతి చోటు చేసుకుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, చండూరు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, జిల్లానాయకులు కావలిఆంజనేయులు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ గంట సత్యం, మాజీ జెడ్పిటిసి మాధగోని విజయలక్ష్మి, మాజీ ఎంపీటీసీ పల్లె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో సగానికి పైగా కాంగ్రెస్ నాయకుల బంధువులు మద్దతుదారులకే కేటాయించారు





**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పారదర్శకంగా లేని ఇండ్ల పంపిణీలో కచ్చితంగా న్యాయపరమైన పోరాటం చేస్తాం వేములవాడ లో బిఆర్ఎస్ నాయకులు సమావేశం వేములవాడ పట్టణం లో డబల్ బెడ్ రూమ్ పట్టాల పంపిణీ పై ప్రత్యేక సమావేశం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు నిర్మాణం సగంలోనే ఉండగా కేవలం రానున్న మున్సిపల్ ఓట్ల కోసం మాత్రమే పంపిణీ చేయడం సరికాదు మీకు నిరుపేద ప్రజల పట్ల ప్రేమ అభిమానం ఉంటే నిర్మాణాలు పూర్తి చేసి ఇచ్చి ఉంటే మేము పూర్తిస్థాయిలో సాగతించే వాళ్ళం ఇండ్ల పంపిణీలో పూర్తిగా అవకతవకలు జరిగాయి...ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పంపిణీ జరగలేదు అధికారులు కూడా ఇందులో తప్పులు చేశారు తప్పనిసరిగా దీనిపై సమాధానం చెప్పాల్సి ఉంటుంది నిరుపేదల పక్షాన కచ్చితంగా నిలదీస్తాం రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలనలో జరిగిన కార్యక్రమంలో భాగంగా వేములవాడ పురపాలక సంఘం పరిధిలో 28 డిసెంబర్ 23 నుండి 6 జనవరి 2024 వరకు దరఖాస్తులను స్వీకరించారు వచ్చిన దరఖాస్తులను 21జనవరి25 నుండి నాలుగు రోజులపాటు వార్డుల వారిగా సభలను ఏర్పాటు చేసి లబ్ధిదారులను గుర్తించిన విషయం మరిచారా...ఒక్కో వార్డులో 60 నుంచి 70 మంది లబ్ధిదారులు ఉండగా కేవలం వార్డుకు ఇందిరమ్మ కమిటీ ద్వారా ఐదుగురిని ఎంపిక చేయడం మిగతా వారిని ఎలా సర్దుబాటు చేస్తారనేది ప్రజల్లో గందరగోళాన్ని గురిచేస్తున్నారు అన్ని సామాజిక వర్గాల న్యాయం చేకూరే విధంగా చేపట్టాల్సిన ఇండ్ల పంపిణీలో పూర్తిగా ఇందిరమ్మ కమిటీల ద్వారా చేయడం కాంగ్రెస్ పార్టీ సొంత ప్రయోజనాల కోసం చేసినట్లుగా ఉందని ఆరోపణ పురపాలక సంఘం పరిధిలో అనేకమంది నిరుపేదలు కనీస నివాసం లేకుండా ఉండగా ఖచ్చితమైన నిబంధనలు పాటించాల్సి ఉండగా పూర్తి స్థాయిలో పక్షపాతంగా వ్యవహ రించారు గడచిన 20 మాసాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో కనీసం ఒక అభివృద్ధి ఒక్కటి కూడా పురపాలక సంఘం లో కనిపించడం లేదు అభివృద్ధి పేరుతో ప్రధాన రహదారిలో కూల్చిన నివాసాలు దుకాణాలకు సంబంధించిన మట్టిదిబ్బలను దాపుగా 50 రోజులుగా తొలగించ లేదంటే మీ పనితనం తెలిసిపోయింది గత బిఆర్ఎస్ పార్టీ నిరుపేద ప్రజల ప్రక్షాళ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వం సేకరించిన 15 ఎకరాలను లేఅవుట్ చేసి నిజమైన లబ్ధిదారుల కేటాయించి మీ నిజాయితీని నిరూపించుకోండి మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్ మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్ సిరిగిరి చందు జోగిని శంకర్ ముద్రకోల వెంకటేశం నాయకులు వాసాల శ్రీనివాస్ నీరటి మల్లేశం కృపాల్ వెంకట్ రెడ్డి పోతు అనిల్ కుమార్ పర్వేజ్ రాకేష్ సాయి రఫీక్ దిలీప్ తదితరులు ఉన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ల నుండి10 శాతం ముస్లింవి తీసేవేయాలని 42 శాతం బీసీలకే

## ధర్నాలో బీజేపీ నేతల డిమాండ్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకటించిన మేరకు 42 శాతం చట్టబద్ధంగా రిజర్వేషన్ల అమలుకై బీఅర్ఎస్ మరియు ‘తెలంగాణ జాగృతి డిమాండ్ పొలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం 2025 మార్చ్ 17 న అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వ ఆమోదంకై పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లులు పెండింగ్లో ఉండడం 30 రోజుల్లో స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు చేసి 90 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని 2025 జూన్ 25 న ఆదేశించడంతో రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సమావేశాన్ని నిర్వహించి పంచాయతీరాజ్ చట్టం 2018 ని సవరిస్తూ ఎన్నికలు జరుపుటకు ఆర్డినెన్స్ జారికై గవర్నర్ ఆమోదం కొరకు ప్రభుత్వంకు పంపించిన ఆర్డినెన్స్ ను గవర్నర్ న్యాయసలహా కోసం కేంద్ర హెూం శాఖకు పంపడంతో ఎన్నికల మరింత జాప్యం బాధాకరమని పొలాస నరేందర్ తన ఆవేదనను వ్యక్త పరిచారు. కేంద్ర ప్రభుత్వ ఆమోధంకై పంపిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లులలో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని 42 శాతం రిజర్వేషన్లలో ముస్లింలకు కల్పించిన 10 శాతం రిజర్వేషన్లను తొలగించాలని పూర్తి స్థాయిలో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకె కల్పించాలని డిమాండ్ చేస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 243- ఈ(6)ప్రకారం బీసీ రిజర్వేషన్లను నిర్ణయించే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని శనివారం హైద్రాబాద్ లో జరిగిన బీసీల మహాధర్నా రాష్ట్ర బీజేపీ నేతలు వారి ప్రసంగాల్లో అన్నారని నరేందర్ అన్నారు. బీసీ డిక్లరేషన్ ప్రకారం ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం బీసీలకు 42 శాతం బీసీ సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమండ్ చేస్తూ బీఅర్ఎస్ పార్టీ ఈ నెల 8 న కరీంనగర్లో బీసీ గర్జన కార్యక్రమం చేపట్టడం జరిగింధని ఈ నెల 4 నుండి 7 వరకు హైదరాబాద్లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై నిరాహారదీక్ష చేపట్టడం ఈ నెల 6న ఢిల్లీలో ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న రిజర్వేషన్లకు ఆమోదం తెలుపాలని కేంద్రాన్ని కోరుతూ ధర్నా చేపట్టడం జరుగుచుండేనని అన్నారు. అఖిలపక్ష పార్టీలు సామాజిక వేత్తలు న్యాయ నిపుణులు మేధావి వర్గాల ముందుకు వచ్చి అందరినీ సమన్వయ పరుస్తూ సమిష్టిగా ప్రధానిని రాష్ట్రపతిని కలిసి బిల్లుల ఆమోదం పొందేవరకు ఢిల్లీలోనే కేంద్రాన్ని మెప్పించి చట్టబద్ధంగా శాస్త్రీయంగా బిల్లుల ఆమోదం పొందుటకు కృషి చేయాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం

### ఘనంగా దేవులపల్లి ధార్మిక జన్మదినం

### ఆస్పత్రి వద్ద 200 మందికి అల్పాహారం పంపిణీ

### చిరంజీవి ధార్మికకు శుభాకాంక్షలు తెలియజేసిన లయన్స్ క్లబ్ సభ్యులు

**దేవరకొండ నీలగిరి వార్త**

లయన్స్ క్లబ్ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాలను కొనసాగింప చేయడమే లయన్స్ క్లబ్బుల ముఖ్య ఉద్దేశమని లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రెసిడెంట్ ఇడం రాములు అన్నారు. విడం రాములు కుమార్తె అల్లుడు దేవులపల్లి చంద్రజ్యోతి రామకృష్ణ ల కుమార్తె దేవులపల్లి ధార్మిక జన్మదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్లకు మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాలను ఆసుపత్రికి వచ్చే వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లయన్స్ క్లబ్ పేదలకు సేవలు అందించడం కోసం ముందు వరుసలో ఉంటుందని ఇటీవల జన్మదిన లయన్స్ క్లబ్ ద్వారా జరిపి ఎంతో ఆనందాన్ని పొందామని చిన్నతనం నుండి సేవను చిన్నారులకు నేర్పించాలని అప్పుడే మనిషిలో ఉన్న గుణ దానగుణం బయటికి వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇడం రాములు యాదమ్మ, ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, జెడ్ సి వనం శ్రీనివాసులు, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య, నీల బుచ్చయ్య, నల్లగాసు సత్యనారాయణ, చిలుకూరి కాశీనాథ్ ఆస్పత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## హనుమండ్ల రాజును పరమాసించిన షబ్బీర్ అలీ

### మహిళా కాంగ్రెస్ నాయకురాలును కోల్పోవడం చాలా బాధాకరం..

**షబ్బీర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు...**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజు హనుమండ్ల రాజు భార్య అనారోగ్యంతో గత సంవత్సరం నుండి హైదరాబాదులో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మరణించింది. మరణించిన వార్త తెలియగానే తెలంగాణ రాష్ట్ర సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సార్ హనుమండ్ల రాజు ఇంటికి వచ్చి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. గత పోయిన ఐదు సంవత్సరాల క్రితం ఆయన యొక్క వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేసి ఓడిపోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఒక మంచి మహిళా నాయకురాలు ను కోల్పోవడం జరిగిందని షబ్బీర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రాజు కుటుంబానికి మరియు ఆయన కుమారునికి అండగా ఉంటానని వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మసూద్. గురుకుల శ్రీనివాస్. గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి. మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్. మెడికల్ రాజు. ఆనంద్. జమీల్. లక్కపది గంగాధర్. కాంగ్రెస్ నాయకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## రాజన్న ఆలయంలో పలు విభాగాలను పర్యవేక్షించిన కార్యనిర్వహణాధికారి

### వేములవాడ రాజన్న ఆలయ ఈవో రాధాబాయి

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని ప్రధాన విభాగాలను ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి రాధా బాయి ఆదివారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మెయిన్ టెంపుల్ ప్రసాద తయారీ ప్రసాద విక్రయ విభాగం ప్రోటోకాల్ విభాగం, సెంట్రల్ గోదాం బుకింగ్ కౌంటర్ ప్రచార శాఖ భక్తుల సమాచార కేంద్రాల్లో నిర్వహణ తీరును ఆమె సమీక్షించారు. అధికారులు మరియు సిబ్బందితో సమావేశంలో ప్రసాదాల తయారీలో ఉపయోగించే పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్వామివారికి నివేదించే ప్రసాదం శుద్ధి ప్రమాణాల పరంగా లోపం లేకుండా ఉండేలా చూడాలని ఆమె సూచించారు సెంట్రల్ గోదాంలో సరుకుల నిల్వలు రిజిస్టర్ల నిర్వహణ టికెట్ కౌంటర్లలో జరిగే లావాదేవీలు సమాచార కేంద్రాల్లో భక్తులకు అందే సేవలపై సమీక్ష జరిపారు. టికెట్ల జారీ విధానం సక్రమంగా కొనసాగాలని ఉద్యోగులంతా సమయపాలన పాటించాలనీ స్పష్టంగా తెలిపారు భక్తుల సమాచార కేంద్రంలోని సిబ్బంది భక్తులతో మర్యాదగా వ్యవహరించాలనీ ప్రసాద నాణ్యతలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు ప్రతి విభాగంలో రికార్డుల నిర్వహణ సరైన విధంగా కొనసాగించాలన్నది ఆమె సూచించారు



# భారత కమ్యూనిస్టు పార్టీ కి వంద సంవత్సరాల చరిత్ర ఉంది

## కార్యకర్తలు సైనికుల పనిచేయాలి

## ఎమ్మెల్యే కునంనేనీ సాంబశివ రావు

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 3 :**

భారత కమ్యూనిస్టు పార్టీకి వంద సంవత్సరాల చరిత్ర ఉందని కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు అన్నారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన సిపిఐ జిల్లా మహాసభ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. రాష్ట్ర జాతీయ మహాసభలు మూడేళ్లకోసారి జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా నాలుగవ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ప్రజలు పార్టీని మరవడం లేదని తెలిపారు. ప్రజా ఉద్యమాలు కమ్యూనిస్టు పార్టీతోనే కొనసాగుతాయని తెలిపారు. కార్మికుల పక్షాన, పేదవారి పక్షాన పోరాడే జెండా కమ్యూనిస్టు పార్టీ దేనిని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. సంగారెడ్డి జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లాలో తాగు సాగునీటికి పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగం రూపుమాపేందుకు ఫ్యాక్టరీలు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సాగుకు ఉపయోగపడేలా ప్రాజెక్టు కట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను ఆమోదం తెలిపేలా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రపతికి నివేదిక పంపడం జరిగిందన్నారు. దాన్ని రాష్ట్రపతి ఆమోదం చేయాల్సి ఉందని తెలిపారు. దీనికి బిజెపి స్వార్థం కోసం అడ్డుపడుతుందని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టు లో తప్పు చేసిన ఎంతటి పెద్దవారినైనా, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి ఈటి నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద పవన్, రాష్ట్ర సభ్యులు ప్రకాష్ రావు జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్, కార్యవర్గ రెహమాన్, తాజోద్దీన్, దత్తు రెడ్డి మెహబూబ్ ఖాన్, రుబీనా కౌన్సిల్ సభ్యులు చిరంజీవి పుష్పాల అశోక్, సిహెచ్ అశోక్, ఇసాక్, లింగం, సతీష్, ప్రేమ్ కుమార్ నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఇల్లు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ ది కూల్చిన చరిత్ర బిఆర్ఎస్ ది

## -ఏం మొహం పెట్టుకొని ధర్నా చేస్తారు-కాంగ్రెస్ నాయకులు

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు3 :**

నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్ రెడ్డికి నిర్మించుకున్న ఇళ్లను కూల్చడమే గాని కొత్త ఇల్లు నిర్మించి ఇచ్చే చరిత్ర లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి 7న్నర ఏళ్లకు పైగా అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో ఒక్క ఇల్లు కూడ పేద ప్రజలకు ఇవ్వలేరని, చాప్ట(%ఎ%),నారాయణఖేడ్,రామోజిపల్లి గ్రామాలలో రాజకీయ కక్షతో నిర్మించుకున్న ఇళ్లను అక్రమంగా కూల్చివేశారు అన్నారు.ఖేడ్ లోని జూకల్ శివారులో 745 రెండు పడకగదులు అసంపూర్తిగా గత ప్రభుత్వం నిర్మించిందని, నిర్మాణాలు పూర్తికాకున్న బిఆర్ఎస్ నాయకులు కొందరు లబ్దిదారుల వద్ద నుండి 30 వేల నుండి 50వేల రూపాయలు తీసుకొని పట్టాలు అమ్ముకున్నారు అన్నారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అసంపూర్తి రెండుపడక గదులను పరిశీలించి పూర్తిగా నిర్మాణం చేపట్టి అర్హులైన పేదప్రజలకు ఇవ్వాలన్న ఉదేశ్యంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తో మాట్లాడి అదనంగా 8 కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు అన్నారు. గతంలో ప్రకటించిన వారిలో చాలామందికి 2,3 ఇల్లు ఉండడమే కాకుండా కోట్లాది రూపాయల ఆస్తులు ఉన్నాయని,కొందరు బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు ఇళ్లను పొందారు అన్నారు. అనర్హులను తొలగించి నిజమైన పేదలకు ఇల్లు ఇవ్వాల్లన్నదే సంజీవరెడ్డి ధ్యేయం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న పేరును తట్టుకోలేని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఓర్వలేక పేదప్రజలను అడ్డుపెట్టుకొని ధర్నా నిర్వహిస్తున్నారు అన్నారు. .ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నారని, నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు అయ్యాయని, ఈపాటికే వందలాది ఇళ్ల నిర్మాణానికి భూమిపూజలు జరిగాయని,కొన్ని ఇల్ల నిర్మాణం జరుగుతుంది అన్నారు.సొంత గ్రామంలో ఇల్లు ఇవ్వలేని వ్యక్తి మాజీ ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో 2000 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అన్నారు.దశాబ్ద కాలంగా



ఒక్క రేషన్ కార్డు కూడ బిఆర్ఎస్ ఇవ్వలేదని, అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా 4లక్షల కొత్త రేషన్ కార్డులు,ఖేడ్ లో 25 వేల రేషన్ కార్డులు అందించానున్నాము అన్నారు.అభివృద్ధి ఒకవైపు,సంక్షేమం ఒకవైపు కొనసాగిస్తూనే 6 గ్యారంటీల అమలు చేస్తున్నాము అన్నారు. సన్నబియ్యం సరఫరా, 60 వేల ఉద్యోగాలు కల్పించాము అన్నారు. 2003లో దివంగత రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన రైతులకు ఉచిత విద్యుత్ కాంగ్రెస్ కొనసాగిస్తుందని, 108,104 మరియు పావలవడ్డి రుణాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినవే అన్నారు.వెనుకబడిన కులాలు రాజకీయంగా ఎదగడానికి బిసి లకు 42% బిసి రిజర్వేషన్ లు కల్పి%శీ%చడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు అన్నారు. బిఆర్ఎస్ తాటాకు చప్పుళ్లకు కాంగ్రెస్ భయపడదాని, ఇప్పటికైనా కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధికి బిఆర్ఎస్ నాయకులు సహకరించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్, నాయకులు సంగన్న, పండరిరెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,సర్దార్ తదితరులు ఉన్నారు.

# దారి దోపిడీ దొంగలు అరెస్ట్ -నగదు స్వాధీనం





**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ఎట్టకేలకు దారి దోపిడీ దొంగలను అరెస్టు చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా లో ని ముంచంగి పుట్టు మండలంలో దారిదోపిడి దొంగలు తమ సత్తా చాటుతూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు. వీరి ఆగడాలకు పోలీసులు చెక్ పెట్టారు. సంఘటనకు సంబంధించి ముంచంగి పుట్టు ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఏడాది జూలై 31 న సాయంత్రం 05.00 గంటల సమయంలో పెదబయిలు మండలం, బొండపల్లి పంచాయతీకి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ కటారి మచ్చేబాబు :01.08.2025 వృద్ధులకు పెన్షన్ పంపిణి వున్నాందున పెదబయలు ఎస్బిఐ బ్యాంకు నుండి 15,62,000 రూపాయలను తీసుకొని వృద్ధులకు పెన్షన్ పంపిణి కొరకు ఆయన గ్రామమునకు వెళుచుండగా మార్గం మధ్య లో బంగారుమెట్ట సమీపంలో గుర్తు తెలియని దుండగులు బండిని ఆపి మారణాయుధాలు (రెండు కత్తులతో) బెదిరించి ఈయన దగ్గర ఉన్నటువంటి 15,62,000 రూపాయల బ్యాగును తీసుకుని వాళ్లు వచ్చినటువంటి స్కూటీ పైన పారిపోగ, అంతట వెల్ఫేర్ అసిస్టెంట్ మరియు పెదబయలు ఎంపీడీవో వెంటనే ముంచింగిపుట్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా ముంచింగిపుట్ ఎస్సై జె రామకృష్ణ కేసు నమోదు చేసి పై అధికారులకు విషయమును వివరించగా పై అధికారులు అల్లూరి సీతా రామరాజు జిల్లా ఎస్పి అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు డిఎస్పీ షేక్ సాహబాజ్ ఆధ్వర్యం లో పోలీసు సిబ్బంది కొన్ని టీములుగా ఏర్పడి దుండగుల కొరకు వెతుకుచున్న సమయం లో 02/08/2025దిన ముంచింగిపుట్ మండలం, జోలపుట్ గ్రామ శివారులో ముగ్గురు వ్యక్తులు అధిక మోతాదులో డబ్బులు పంచుకున్న సమయంలో జి.మాడుగుల సీఐ శ్రీనివాసరావు ముంచింగిపుట్ పోలీస్ స్టేషన్ రామకృష్ణ సిబ్బంది ఆ ప్రదేశమునకు వెళ్లి చాకచక్యంగా ముగ్గురు దుండగులను పట్టుకొని ప్రశ్నించగా సదరు దుండుగులు తేదీ 31.07.2025 న వెల్ఫేర్ అసిస్టెంట్ వద్ద నుండి బెదిరించి బ్యాగును తీసుకుపోయిన ఆ సొమ్మును మేము పంచుకుంటున్నామని వివరించగా, వారి దగ్గర ఉన్నటువంటి 15,62,000 రూపాయిలను, మూడు ఆండ్రోయిడ్ మొబైల ను, ఒక స్కూటీ బేరింగ్ నెంబర్ ఓడి 10 జెడ్ 1798 ను, రెండు (2) కత్తులు ను జి.మాడుగుల సిఐ ముంచింగిపుట్ ఎస్సై స్వాధీన పరుచుకున్నారు. ఈ దొంగతనం లో ఉన్న ముద్దాయిలు ముగ్గురు వ్యక్తులు ఒరిస్సా రాష్ట్రం కు చెందిన వారుగా గుర్తించారు.సంతోష్ కుమార్ మహాపాత్ర , వికాస్ కొర ,స్వప్నిల్ దురై , లో డబ్బు సంపాదించాలనే ఉద్దేశం తో ఈ దొంగతనం చేసినారు. ఈ దొంగతనములో వెల్ఫేర్ అసిస్టెంట్ పోగొట్టుకున్న 15,62,000 15, రూపాయలను పూర్తి మొత్తం లో 15,62,000 స్వాదిన పరుచుకోవడం జరిగినది. స్వాధీనం చేసుకున్న డబ్బులను, ముద్దాయిలును కోర్ట్ లో హాజరు పరిచి రిమాండ్ కి తరలించడం జరుగుతుందన్నారు. జిల్లా లో అన్ని ప్రాంతాలు లు సీసీ టీవీ ఫుటేజ్ లు ఏర్పాటు చెయ్యడం జరిగిందని, దొంగతనాలు నివారణకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని. ప్రజలు ఎవరు బయపడకుండా ఉండాలని ఎస్పీ అమిత్ బర్దర్ వివరించారు, ప్రజలు కు తమ వంతు అప్రమత్తం గా ఉండాలని అనుమానిత వ్యక్తులు సమాచారం పోలీస్ లు కు అందజేసి డిపోర్టుమెంట్ కి సహకరించాలని సూచనలు ఇచ్చారు.ఈ కేసు ని ఛేదించిన సిబ్బందిని అల్లూరి సీతా రామరాజు జిల్లా ఎస్పి అమిత్ బర్దర్ అభినందించి రివార్డ్ లు అందజేశారు.

# ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

## - మానవత్వాన్ని చాటిన పోతుల మైపాల్ రెడ్డి

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 3:**

నారాయణఖేడ్ మండల పరిధిలోని జగన్నాథ్‌పూర్ వద్ద ఆదివారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఎదురెదురుగా వచ్చిన ద్విచక్రవాహనాలు బలంగా ఢీకొనడంతో మెత్రి నాగేష్ మరియు తోర్నల్ నర్సింలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన జరిగిన సమయంలో ఆ దారిన వెళ్లుతున్న పోతుల మైపాల్ రెడ్డి మానవత్వాన్ని చాటుతూ తన వాహనంలోనే బాధితులను నారాయణఖేడ్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై స్థానికులు ఆయన సహాయసత్వాన్ని ప్రశంసించారు.



# రైతుల అభివృద్ధికి సొసైటీలు తోడ్పాటు

**చాగల్లు/ కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

సహకార స్ఫూర్తితో ఏర్పాటైన సొసైటీలు రైతుల అభివృద్ధికి తోడ్పడతాయని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు చిక్కాల సహకారసంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బ్యాంకు ఆవరణంలో ఆదివారం నిర్వహించారు. శాసనసభ్యులు. ముప్పిడి వెంకటేశ్వరరావు ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, మాజీ ఏం సి చైర్మన్ ఆళ్ల హరిబాబు స్థానిక తెలుగుదేశం నాయకులు హాజరయ్యారు. సొసైటీ చైర్మన్గా గా యంత్రప్రగడ అబ్బులు సభ్యులుగా కేత సత్యనారాయణ , జక్కు గంగరాజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో సొసైటీలు అభివృద్ధి చెందాయని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పాటుపడుతున్నాయని రైతులకు ఎరువులు, విత్తనాలు, మందులు,వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై అందిస్తున్నామని ఈ సొసైటీ కి దాదాపు 2377మంది రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారని సొసైటీ అధ్యక్ష పదవి పూల బంతి కాదని ముళ్ళ కిరీటం అని గత వైసిపి ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు రైతులకు సంచులు కూడా ఇవ్వలేదని ధాన్యం కొనుగోలు డబ్బులు కూడా సరిగా ఇవ్వలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు అండగా ఉందని ఎరువులు, విత్తనాలు, సరైన సమయంలో రైతులకు అందించడం రైతుల ఖాతాలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కలిపి 7000 రూపాయలు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అందించామని సంవత్సరానికి రైతుకి 20000 అన్నదాత సుఖీభవ పి యం కిసాన్ ద్వారా అందిస్తున్నామని రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నామని ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే డబ్బును రైతులు అకౌంట్లో జమ చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు యంత్రప్రగడ వెంకటేశ్వర చౌదరి సామసాన్ని నరసింహమూర్తి, గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు పాలపర్తి సత్యనారాయణ, చిటికెన పెంటారావు స్థానిక తెలుగుదేశం కార్యకర్తలు రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# గజపతినగరం లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని గజపతినగరం గ్రామం లో గవర్నమెంట్ స్కూల్ వద్ద, జిల్లా అందత్వ నివారణ సంస్థ అనకాపల్లి వారి సౌజన్య తో, కాళ్ళ జగ్గారావు పవిత్రాన్ జ్ఞాపకార్థంగా వారి కుటుంబం సభ్యుల ఆధ్యర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిబిరం లో 70 మంది కంటి రోగులకు పరీక్షలు చేయగా 23 మందిని కంటి ఆపరేషన్ ఎంపిక చేసి, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. కంటి నరాలు చికిత్స కోసం 1, కంటి పై పొర చికిత్స కోసం 1,కంటి నీటి కాసుల చికిత్స కోసం 1,కంటి రెప్పల చికిత్స కోసం 1,మరియు చిన్నపిల్లల కంటి చికిత్స కోసం 1, వీరిని ప్రత్యేకంగా ఉన్న స్పెషల్లిస్టులు (ప్రముఖ డాక్టర్లు) చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు ఈ శిబిరం నుండి శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి రెఫెర్ చేశారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ క్రిష్ణ కుటుంబ సభ్యులు, శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ దేవి, శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎం.అరుణ్ కుమార్, నర్సింగ్ స్టాఫ్ అనిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# మండలంలో 133 మందికి స్పౌజ్ పెన్షన్లు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలో 133 మందికిస్పోజ్ పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో వి హేమ సుందర రావు తెలిపారు. మండలంలోని 23 పంచాయతీల పరిధిలో గల 13 సచివాలయాలకు చెందిన అర్హులైన 133 మంది లబ్ధిదారులకు 4000 చొప్పున 5,32,000 కంపెనీ చేయడం జరిగిందని వీరికి ప్రతినెల పెన్షన్ అందజేయడం జరుగుతుందన్నారు.



# పాఠశాల విద్యార్థుల అదనపు తరగతి గదులకు. శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు, చైర్మన్ మార్నేని రవీందర్ రావు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని పున్నేల్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం దాత కొయ్యాడ రామ్మూర్తి సహకారంతో రెండు అదనపు గదులకు నేడు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు తొలుత ఎమ్మెల్యే నాగరాజు, చైర్మన్ రవీందర్ రావు గారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన గ్రామ నాయకులు, కార్యకర్తలు అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతిష్టాత్మకంగా విద్యా, వైద్యం, రైతుల మీద దృష్టి సారించి ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయించి విద్యకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ ముందుకు వెళుతున్నాను అన్నారు. పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా ప్రభుత్వ మరియు దాతల సహకారంతో అదనపు తరగతి గదులను నిర్మిస్తున్నామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. తరగతి గదుల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. దశల వారీగా అన్ని పాఠశాలలు అభివృద్ధి చేయడం జరుగుతుందని, విద్యార్థులు ఏకాగ్రతతో నిశ్చింతగా చదువులు కొనసాగించేందుకు అవసరమైన ఆహ్లాదకర వాతావారణాన్ని కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో చదువుకొని ఉన్నత స్థాయి ఉద్యోగం/ వ్యాపారం చేస్తున్న ప్రతి ఒక్కరూ "పే బ్యాక్ టు ద సొసైటీ" అనే నినాదంతో తమ గ్రామానికి, పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తూ ఉండాలన్నారు. అదనపు తరగతి గదులకు సహకార అందిస్తున్న కొయ్యాడ రామ్మూర్తి ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇల్లందుల సారయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యకులు కత్తి సుదీర్ గౌడ్, బాల్ మంచ్ వరంగల్ జిల్లా చైర్మన్ రుగ్వేద్ రెడ్డి, మాజీ సర్పంచ్ కత్తి దేవేందర్, కాంగ్రెస్ నాయకులు రాయపురం సాంబయ్య, పోలపల్లి బుచ్చిరెడ్డి, బొమ్మినేని రాకేష్ రెడ్డ, మండల మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ జనహిత పాదయాత్రలో పాల్గొన్న. జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ అయుబ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాంగ్రెస్ పార్టీ తలపెట్టీనా జన హిత కార్యక్రమంలో భాగంగా నేడు నిజామాబాద్ జిల్లా అర్మూర్ పట్టనం లో జన హిత పాద యాత్ర. ప్రభాత్ పేరి. మరియు శ్రమదానం కార్యక్రమలో తెలంగాణ ఇంచార్జ్ ఏ. ఐ. సి. సి కార్యదర్శి కుమారి మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రాధసారధి మహేష్ కుమార్ గౌడ్ ఏ. ఐ సి. సి కార్యదర్శి సంపతన్న. మంత్రి సీతక్క, రాష్ట్ర వాక్ఫ్ బోర్డ్ చైర్మన్. నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ అజ్మాతుళ్ళ హుస్సేని. గార్లతో పాల్గొన్న జిల్లా మైనార్టీ విభాగ అధ్యక్షులు మహ్మద్ అయూబ్. జన హిత పాదయాత్ర ముఖ్య హుద్దేశం ప్రభుత్వ పధకాలు అర్హులైన వారికీ చెరుతున్నాయా. రాష్ట్రం లో ఇంకా ఏ ఏ సమస్యలు ఉన్నాయి. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విధ్యుత్. ఉచిత బస్సు. కల్యాణ లక్ష్మి. సన్న బియ్యం. ఉచిత గ్యాస్. రేషన్ కార్డు. పెన్షన్స్ రైతు రుణమాఫీ. తదితర పధకాలపై ప్రజల స్పందన మెరుగైన ప్రజా సేవలు చేయడానికి జనం నుండి తెలుసుకుని వీటిని ప్రభుత్వం వారధి లా పని చేశే కార్యక్రమమే జనహిత కార్యక్రమామని ప్రజలు వినియోగించ్చుకోవాలని మమ్మద్ అయూబ్ కోరారు.



## ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 177 చిన్నారులకు విముక్తి. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో పనులు చేస్తున్న 177 చిన్నరులకు విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. గత నెల జులై మొదటి తారీఖు నుండి నెలాకరు వరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, కార్మిక శాఖతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికులు, బడి మానేసిన 177 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించడం జరిగింది ఇందులో 149 మంది బాలలు, 28 మంది బాలికలు వున్నారు. ఇందులో ఇతర రాష్ట్రాలకు 97మంది చిన్నారులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగింది. ఈ తనిఖీల్లో గుర్తించిన 177 చిన్నారులను వారి తల్లిదండ్రులకు అప్పగించడమైదని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని. ఎవరైనా చిన్నారులతో వెట్టి చాకిరీ చేయించుకునే యాజమానుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై బాలల న్యాయ చట్టం అనుసరించి చిన్నారులను పనిలో పెట్టుకున్న యాజమాన్యంకు రెండు సంవత్సరాల జైలు శిక్ష, 50వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## రామన్నపేట లో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరంలోని 28 వ డివిజన్ రామన్నపేట లో తాళ్లపెల్లి రమేష్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా తన మిత్రులంతా కలిసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణి చేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం సందర్బంగా తన మిత్రులంతా కలుసుకొని స్వీట్స్ అందజేసుకోవడం సంతోషం గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో సూరజ్ గౌడ్, అప్పరాజు రాజు, పూజారి కుమారస్వామి, కుర్న వెంకటేశ్వర్లు. ఉప్పరపెల్లి రమేష్, శ్రీనాథ్,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కుమార్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు సుమారు 100 మంది ఈ వేడుకల్లో సతీ సమేతంగా పాల్గొన్నారు ఆదివారం మడికొండ మడికొండలోని రిసార్ట్ లో ఈ వేడుకలను సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు వ్యాపారులు నగర ప్రముఖులు పిల్లాపాపలతో ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటపాటలతో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గందే కల్పన నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆటవిడుపుగా ఉండేందుకు ఇలాంటి వేడుకల సందర్భంగా ఒకరినొకరు కలుసుకొని బాగోగులు చర్చించుకుని కొద్దిపాటి సమయాన్ని మిత్రులతో గడిపేందుకు కేటాయించుకోవడం నేటి యాంత్రిక యుగంలో జీవనశైలి మారుతున్న క్రమాన్ని సరిదిద్దుతుందని అన్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఉపాధ్యాయులు ఉపాధ్యాయినిలు వ్యాపారులు ఇతర ఉద్యోగస్తులు ఈ వేడుకల్లో పాల్గొని అత్యధిక సమయాన్ని కుటుంబ సభ్యులతో గడిపి ప్రశాంత వాతావరణన్ని ఆక్సిజన్ పార్క్ లాంటి రిసార్ట్స్ లో ఉండడం అభినందనీయం అన్నారు. ఎన్పీడీసీఎల్ ఎస్సీ గాందె మల్లికార్జున్ , డి ఇ లు అమర్నాథ్ సత్యనారాయణ ఉపాధ్యాయులు పాల వెంకటేశ్వర్లు కృష్ణమూర్తి సత్యం , రవిచందర్, శంకర్ రావు , వద్దిరాజు నివేదిత రమ, అరుణ తో పాటు వ్యాపారవేత్తలు పాల్గొని వేడుకలను ఆస్వాదించారు



## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా ఐపీఎస్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవస్థానాన్ని ఆదివారం ఉ దయం తెలంగాణా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్యా మిశ్రా, ఐ.పి.ఎస్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన సౌమ్యామిశ్రా కి భద్రకాళి శేషు అయ్యగారు, ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో సౌమ్యామిశ్రా వెంట శుభం ప్రకాష్, ఐ.పి. ఎస్ తదితర పోలీసు అధికారులున్నారు. ఈ రోజు ఆదివారం కూడా కావడంతో భక్తులు అమ్మవారి దర్శనమునకు పోటెత్తారు.



# రెండు రోజులు నీటి సరఫరా బంద్.

## డక్ట్ నిర్మాణ పనులలో భాగం గా కొనసాగుతున్న పైప్ లైన్ మార్పు పనులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ శివ నగర్ ప్రాంతం లో డక్ట్ నిర్మాణ పనులలో భాగం గా పైప్ లైన్ మార్చుతున్న నేపధ్యం లో రెండు రోజుల పాటు (సోమ, మంగళ వారాల్లో) నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు బల్దియా కాశీబుగ్గ సర్కిల్ ఇంచార్జి ఈ ఈ సంతోష్ బాబు నేడోక ప్రకటన లో తెలిపారు. ఈ కారణం గా 34 వ డివిజన్ లోని అన్ని ప్రాంతాల తో పాటు 35 వ డివిజన్ పరిధి లోని ఎసి రెడ్డి నగర్ ప్రాంతం లోని మొత్తం ఏరియా తో పాటు నందూర్ బార్ హొటల్ లేన్,గంగా దేవి హొటల్ లేన్, ఎస్సీ వాడ, సిక్కు వాడ లేన్, పెద్ది మల్లా రెడ్డి నగర్ తో పాటు 38 వ డివిజన్ కు చెందిన రుద్ర మాంబ నగర్,పోచమ్మ టెంపుల్ లేన్, ఫోర్ట్ రోడ్ ప్రాంతాల్లో రెండు రోజులు (సోమ, మంగళ వారాలు) నీటి సరఫరా జరగదని అట్టి ప్రాంత వాసులు గమనించి బల్దియా కు సహకరించాలని ఇంచార్జి ఈ ఈ కోరారు.

# ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ఆగస్టు 9న ప్రకటించాలి

ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఆదివాసీ యువగళం జీపు జాతా మూడవ రోజు ముంచంగి పుట్టు మండలకేంద్రంలోగల గ్రామలు కీలగడ, సుజనకోట,బంగరు మెట్ట,కొత్తూరు గ్రామాల మీదుగా ముంచింగి పుట్టు యువగళం-జీపు జాతా ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీనీ ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ మరియు ఆదివాసి నిరుద్యోగులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత ఎం.ఎం.శ్రీను అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్న పడాల్ కో కన్వీనర్ కూడా రాధాకృష్ణ మాట్లాడుతూ ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ఆగస్టు 9వ తేదీన ప్రకటించాలని. 2025 మెగా డీఎస్సీలో గిరిజన ప్రాంత ఉద్యోగాలు అల్లూరి సీతారామరాజు జిల్లాలో 400 పోస్టులకు గాను 24 పోస్టులు మాత్రమే స్థానిక అభ్యర్థులకు రావటం జరుగుతుంది. 376 పోస్టులు నష్టపోవటం జరుగుతుంది. అంతేకాకుండా షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న 19 శాఖల్లో 35 రకాల ఉద్యోగాలు స్థానికులకు చెందకుండా పోతుందని నిరుద్యోగులు ఆదివాసి సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగం ఉపాధ్యాయ పోస్టులన్నీ ఆదివాసులకే ఇస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన హామీని 20 25 మెగా డీఎస్సీ నుండి అమలు చేయాలని తెలిపారు. షెడ్యూల్ ప్రాంతంలో 95% పైగా గిరిజనులు ఉన్నప్పటికీ ఐదు శాతం మంది నాన్ ట్రైబల్ ఉన్న ప్రాంతంలో ఆదివాసీలకు ఆరు శాతం రిజర్వేషన్ కల్పించడం చాలా దారుణమని తెలిపారు. ఆదివాసీలకు ప్రత్యేకమైన ఉద్యోగ భద్రత చట్టం తీసుకురావాలని కోరారు. ఆగస్టు 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు వివిధ గ్రామాలు, 8 మండలాల కేంద్రాలలో జరుగుతున్న ఆదివాసి యువగళం జీపు జాతా కార్యక్రమంలో ఆదివాసి సోదరీ సోదరీమణులు, నిరుద్యోగులు,జయప్రదం చేయాలని కోరారు. జీపు జాతా రథసారథులు. ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్నపడాల్ ,ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సాగిన సత్యనారాయణ, ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కోకన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో-కన్వీనర్ భాను,వెంగడ జగన్ ముంచింగి పుట్టు మండల కో-కన్వీనర్,పెదబయలు కన్వీనర్ జె చలపతి,సిహెచ్ రావు,కే మాధవరావు,పి.సతీష్,కె. సింహాచలం, కె. దాసు బాబు, వి.సురేష్,కె నానిబాబు, నిరుద్యోగులు,వంతల రాజం నాయుడు,కఘుపతి,వి గోపి ఈ కార్యక్రమంలో,నిరుద్యోగులు పాల్గొన్నారు.




## ఉద్యోగులు బాధ్యతగావిధులు నిర్వహించాలి -సర్పంచ్ రమాదేవి

చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించాలని అర్చన గిరి సర్పంచ్ బోడాల రమాదేవి అన్నారు. చీడికాడ మండలం, అర్జునగిరి గ్రామ పంచాయతీ సచివాలయం లో విధులు నిర్వహించి బదిలీ పై వెళ్లిన సిబ్బంది కి ఆత్మీయ వీడ్కోల సభను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రమాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి బాధ్యతగా విధులు నిర్వహించి ప్రజల్లో మమేకం అవ్వాలని ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించాలని అప్పుడే గుర్తింపు లభిస్తుందన్నారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించి ఎలా గుర్తింపు పొందారో బదిలీ అయిన స్థానంలో కూడా ప్రజలకు సేవలు అందించి గుర్తింపు పొందాల్సిన బాధ్యత మీపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో చీడిపల్లి మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నాయుడు, అర్జునగిరి, చీడిపల్లి పంచాయతీ గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది యువత పాల్గొన్నారు.



## శ్రీ సాయి స్ఫూర్తి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రాంగణంలో శ్రీసాయిస్ఫూర్తి హాస్పిటల్ యాజమాన్యం వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారుశ్రీ . ఈ శిబిరం లో సుమారు 900 మంది విద్యార్థులకు డా. వర్మ, డా.మౌనిక, డా.రామారావు లు ఉచిత పరీక్షలు నిర్వహించి, బలానికి మల్టీ విటమిన్ మందులు ఉచితంగా అందించినట్లు హాస్పిటల్ సి.ఈ.ఓ గూడా విజయ రాజు తెలిపారు, ప్రతినిధి లింగం పల్లి సుధీర్ పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఆస్పత్రి యాజమాన్యానికి మాంటిస్సోరి హైస్కూల్ కరెస్పాండెంట్ వి. వి. అనీష్ ధన్యవాదాలు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గున్న వైద్యులకు యాజమాన్యం ఘనంగా సన్మానించారు.






# గౌడ జాతి అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడుతోంది

## రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు నారాయణ గౌడ్





**నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 3:**

గోపా ఖమ్మం జిల్లా అధ్వర్యంలో గౌడ్ విద్యార్థి విధ్యార్ధినీలకు 2024-25 విద్యలో ప్రతిభ కనపరిచిన వారికి పురాస్కారాలు, సత్కారాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎమ్మేల్సీ బాలసాని లక్ష్మినారాయణ గౌడ్, హాజరయినారు. నాయుడు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనెక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ముఖ్యంగా విద్యపై భారీగా నిధులు ఖర్చు చేస్తుందని ఈ సమయంలో బలహినవర్గాల పిల్లలు ముఖ్యంగా గౌడ్ జాతి బిడ్డలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. ప్రభుత్వం బలహినవర్గాల కొసం 42% రిజర్వేషన్లు కల్పిస్తుందని తద్వారా విధ్యా ఉపాధి అవకాశాలతొ ఆర్థిక పరిస్థితి మేరుగుపడుతుందన్నారు. పిల్లలందరు మంచిగా చదువుకొవాలని కొరారు. బాలసాని లక్ష్మినారాయణ గౌడ్ మాట్లాడుతూ గౌడ్ పిల్లలందరు బాగా చదువుకొవాలని, గౌడ్ పిల్లల విద్యను ప్రొత్సహించడానికే గోపా ఏర్పడిందని, ప్రభుత్వం కూడా గౌడ్ కులం పరిస్థితి మేరుగుపడటానికే స్థలం కేటాయించిందన్నారు. త్వరలో గౌడ్ కమ్యూనిటీ హల్ నిర్మాణం చేపడుతుందని తెలిపారు. రాష్ట్ర గోపా అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ గోపా స్థాపించి 50 సంవత్సరాలు అయిందని ఈ సందర్భంగా గోపా స్వర్ణోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని దానిలొ భాగంగా ప్రతిభ కలిగిన సత్కారాలు మరియు సన్మానాలు సామాజిక కార్యక్రమాలు గౌడ్ బిడ్డల కొసం చేస్తున్నదని తల్లిదండ్రులు పిల్లలని చదువుకొవడానికి ప్రొత్సహించాలని కొరారు. ఈ సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్ మాట్లాడుతూ గోపా ఖమ్మం జిల్లా గౌడ్ ల చైతన్యం కొసం, కుల అభివృద్ధి కొరకు పిల్లలు విద్యలొ రాణించడానికి చైతన్య కార్యక్రమాలు నిర్వహించుచున్నదని తెలిపారు. గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాసరావు గౌడ్ మాట్లాడుతూ పిల్లలందరు విద్యలొ ప్రతిభ కనబరచి ప్రజలకు సేవ చేసె ఉద్యోగాలు పొందాలని ఎన్ని ఇబ్బందులు ఉన్న చదువుని మాన వద్దని ఎమైన ఇబ్బందులు ఉంటే గోపా దృష్టికి తీసుకురావలని తెలిపారు. ఈ కార్యక్రమాలొ గోపా కోశాధికారి గండు యాదగిరి గౌడ్, గోపా గౌరవ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ గౌడ్, డాక్టర్ ప్రవీణ్ గౌడ్, డాక్టర్ రాం ప్రసాద్ గౌడ్, డాక్టర్ రణధీర్ గౌడ్, డాక్టర్ కట్టా శివాజీ గౌడ్, డాక్టర్ గొపగాని సురేందర్ గౌడ్, గుడిద శ్రీనివాస్ గౌడ్, కత్తి నెహ్రూ గౌడ్, అమరగాని వేంకటేశ్వర్లు గౌడ్, వడ్డేబొయిన నరసింహ రావు గౌడ్, బిచ్చాల తిరుమల రావు గౌడ్, కట్టెకొల వెంకన్న గౌడ్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, బొల్లికొండ దర్గయ్య గౌడ్ సూర్యపేట జిల్లా నుండి గోపా అధ్యక్షులు బూర రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెట్టాలి.

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు.పదవీ విరమణ పొందిన వారిలో , ఏ. ఎస్. ఐ వివిఎల్ ఎన్ మూర్తి,హెడ్ కానిస్టేబుల్ జె. కేశవ్, కానిస్టేబుల్ యం. ఎల్లయ్య, నాల్గవ తరగతి ఉద్యోగి కె. యాదయ్య వున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం పోలీసులకు అదర్శంగా నిలుస్తుందని, నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని, మీ అందించిన సేవలు మరువమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి, శ్రీనివాస్, ఆర్. ఐలు నాగయ్య, సతీష్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.



# శ్రీ గోవిందాద్రి సేవాదళ్ లోగో ఆవిష్కరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆదివారం గోవిందరాజస్వామి దేవాలయ మెట్ల ప్రాంగణం యందు గోవిందాద్రి సేవాదళ్ క్రియాశీలక కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో సేవాదళ్ యొక్క లోగో ను ఆవిష్కరించడం జరిగినది అదేవిధంగా భవిష్యత్తులో గోశాల నిర్వహణ, భజగోవింద, దళిత గోపాలం కార్యక్రమము కృష్ణాష్టమి వేడుకలు గురించి, సంస్థ యొక్క సంస్థగత విషయాల గురించి కార్యవర్గం చర్చించడం జరిగినది. ఈసారి గోవింద రక్ష కార్యక్రమానికి వరంగల్ నగరంలో ఉన్న మహిళ ప్రముఖులందరిని ఆహ్వానించాలని నిర్ణయించడం జరిగినది. అతికొద్ది కాలంలోనే గోవిందాద్రి సేవాదళ్ ను హిందూ సంఘాల ఐక్యవేదిక గుర్తించడం ఎంతో సంతోషకరమైన విషయం. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సేవాదళ్ గౌరవాధ్యక్షులు చింతాకుల అనిల్ రాష్ట్రీయ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు మండల భూపాల్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆడిక రంజిత్ కుమార్, అధ్యక్షులు యాట ప్రతాప్ , సేవాదళ్ సహాయ కార్యదర్శి ధనలక్ష్మి గ, సేవికాదళ్ ఉపాధ్యక్షురాలు పట్టాభి రాజేశ్వరి గారు మరియు సేవాదళ్, సేవికాదళ్ కార్యవర్గము పాల్గొనడం జరిగినది.



# గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలి,అందరిని పర్మినెంట్ చెయ్యాలి

## సిబ్బందిని అందరిని 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలి

## “సీఐటీయూ జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం”

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 03**

మునగాల: గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సేవలను గుర్తించి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లాకమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఆదివారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ సిఐటియు అనుబంధం మండల కమిటీ సమావేశం మామిడి వెంకన్న అధ్యక్షతనజరిగినది. ఈసమావేశ%శీ% లో సీఐటీయూ జిల్లా కమిటీసభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ, గ్రామాలలో పారుశుద్ధ్యం, మంచినీటి సరఫరా,వీధిలైట్లు,డంపింగ్ యార్డ్స్,హరితహారం,పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు తదితర పనులు వివిధ కేటగిరీల వారీగా పనిచేస్తు. అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతు పంచాయతీ కార్మికులుగా సేవలందిస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 51 ని సవరించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కేతగిరీల వారీగా వేతనాలు పెంచాలని కారోబార్,బిల్ కలెక్టర్ల, ను స్పెషల్ స్టేటస్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ మండలకార్యదర్శి వెంకన్న, ఉపాధ్యక్షులు టి ముత్తయ్య, ఎం ముత్తయ్య, బి పరుశు రాములు, ఎస్ నాగరాజు, జి ప్రసాద్, రఘు,నరసయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ ఆత్మీయ సమ్మేళనం

## సొసైటీ లోగోను ఆవిష్కరించిన తహసిల్దార్ సైదులు

**ఖమ్మం నీలగిరి వార్త ఆగస్టు 3:**

శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వెలుగుమట్ల పార్కులో శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ సభ్యులు కుటుంబ సమేతంగా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం అర్బన్ తాసిల్దార్ దొడ్డారపు సైదులు శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ లోగోను, సొసైటీ విధివిధానాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా వన వనజీవి రామయ్య జ్ఞాపకార్థం వెలుగుమట్ల పార్కు నందు ఒక మొక్కను నాటి వందనం సమర్పించారు శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ, కార్యదర్శి విలాసాగారపు ప్రసాద్, గౌరవ అధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ, ట్రెజరర్ కొలిచలం చిరంజీవి, రాచర్ల రాజు, శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు దరిపల్లి కిరణ్, ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్, ప్రధాన కార్యదర్శి మొగలిచెర్ల వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి దరిపల్లి భాస్కర్, సంయుక్త కార్యదర్శి గుమ్మడేల్లి సైదారావు, సమన్వయకర్త సర్వయ్య, గౌరవ సలహాదారులు పోలూరి పరశురాములు, సభ్యులు పోరల్ల కృష్ణ, కానుగుల వేణు, వరికళ్ళు లక్ష్మీనారాయణ అవునురి అశోక్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.




# డివిజన్ అధ్యక్షుల శిక్షణా శిబిరంలో పాల్గొన్న. జిల్లా బిజెపి సీనియర్ నేతలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారతీయ జనతా పార్టీ మండల, డివిజన్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో భాగంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు “గంట రవికుమార్” , వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు “కొండేటి శ్రీధర్” , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్: “వన్నాల వెంకటరమణ” , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి “రానా ప్రతాప్” రెడ్డి గారితో కలిసి “చికిత్స” విభాగంలో పాల్గొన్న కారంపూడి ఉమేష్ నేత.



# కొక్కిరేణి లిఫ్ట్ ఇరిగేషన్ ఎల్ 30/31 కాలువలో పూడిక ను, తీయించాలి

## రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లిఫ్ట్ చైర్మన్ మెదరమెట్ల వెంకటేశ్వరరావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 03**

మునగాల:మండలపరిధిలోని కొక్కిరేణి లిఫ్టు కాలువలోని కూడికను వెంటనే తొలగించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లిఫ్టు చైర్మన్ మెదరమెట్ల వెంకటేశ్వరరావు తెలిపారు. మట్టి కంపచెట్లతో నిండిపోయిన కాలువలను, ఆయన పరిశీలించి మాట్లాడుతూ, కొక్కిరేణి లిఫ్ట్ ఇరిగేషన్ ఎల్ 30,31,కాలువలు శిధిలాయవస్థలో ఉన్నాయని, పలుమార్లు అధికారుల దుస్థితి తెచ్చిన పట్టించుకోకపోవడం, నిర్లక్ష్యంగావ్యవహరించారని, ఈ వానాకాలం సీజన్ కి సాగునీటి విడుదల చేసిన కూడిపోయిన కాలువల కారణంగా చివరి భూములకు నిర్మించలేదని ఆవేదన వ్యక్తంచేశారు,సాగునీటి కోసం రైతులు తిప్పలు పడుతున్నారని చెప్పారు,కాలువలో పూడిపోయి ఉన్న మట్టిని కంపచెట్లను, గడ్డిని రైతులే స్వయంగా తొలగించుకుంటున్నారని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి కాల్వ మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.



# పబ్లిక్ క్లబ్ అభివృద్ధికి కృషి

## -పబ్లిక్ క్లబ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ భూమి పూజ-త్వరలో స్విమ్మింగ్ ఫుల్ నిర్మాణం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో షాపింగ్ కాంప్లెక్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నేను కార్యదర్శిగా ఉన్నప్పుడు 51 దుకణాలతో షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మించి పబ్లిక్ క్లబ్ కు నెలకు 3లక్షల రూపాయల వరకు ఆదాయ మార్గం వచ్చే విధంగా చేశామన్నారు. గత సంవత్సరం ఇదే తారీఖున కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశామని గత పాలకవర్గం చేసిన అవినీతిని తప్పిదాలను సరిచేయడానికి 6 నెలల సమయం పట్టిందని త్వరలో 365 రోజులు సూర్యాపేట పట్టణ ప్రజలకు, పబ్లిక్ క్లబ్ సభ్యులకు అందుబాటులో ఉండేలా స్విమ్మింగ్ ఫుల్ నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలి, పబ్లిక్ క్లబ్ ఉపాధ్యక్షుడు మర్రు హనుమంతరావు, కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు శెనగాని రాంబాబు, బత్తిని వెంకటేశ్వర్లు,ఫరిదోద్దీన్ అహ్మద్, పోలేబొయిన నర్సయ్య యాదవ్, గవ్వ కేశవ రెడ్డి,రాచకొండ శ్రీనివాస్, నిమ్మల వెంకటేశ్వర్లు, చల్లా సత్యనారాయణ, పబ్లిక్ సీనియర్ సభ్యులు కుమ్మరికుంట్ల లింగయ్య, వెలుగు కరుణాకర్, సంపత్,దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.



# లారీ యజమానుల సంఘం పూర్తిస్థాయి కమిటీ ఎన్నిక

## ప్రధాన కార్యదర్శిగా దగ్గు శ్రీనివాసరావు

## మొదటి ఉపాధ్యక్షులుగా తేజావత్ వీరన్న

## ఎన్నికల ప్రశాంతం: ఎన్నికల సంఘం అధికారి కొత్తా

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 3:**

పట్టణ లారీ యజమానుల సంక్షేమ సంఘం ఎన్నికల ప్రశాంతంగా జరిగాయని కొత్తా వెంకటేశ్వరరావు తెలిపారు. ఎన్నికలలో ప్రధాన కార్యదర్శి పదవికి నలుగురు అభ్యర్థులు పోటీపడినారు కొమ్ము మధు కుమార్13 ఓట్లు, దగ్గు శ్రీనివాసరావు 282 ఓట్లు షేక్ జానీ బాబు 10, సుంకి మదారయ్య 98 ఓట్లు పొందారు, ప్రధాన కార్యదర్శిగా దగ్గు శ్రీనివాసరావు 184 ఓట్ల ఆదిక్యాంతో విజయం సాధించినారు. మొదటి ఉపాధ్యక్ష పదవికి అభ్యర్థులు తేజావత్ వీరన్న 242 ఓట్లు, పొట్లపల్లి సర్వయ్య 164 ఓట్లు రావడం జరిగినది. తేజావత్ వీరన్న 78 ఓట్ల ఆధిక్యంలో విజయం సాధించినారు అధ్యక్ష పదవికి బోయపాటి కృష్ణ కుమారి గారు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు ఉపాధ్యక్షుడు 2 పదవికి బాల్తు శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు సహాయ కార్యదర్శి1 పదవికి షేక్ మస్తాన్ వలి గారు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు సహాయ కార్యదర్శి2 పదవికి ఎండి హాలీమ్ ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు కోశాధికారి పదవికి చంద్రా సీతారాం గారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు కార్యవర్గ సభ్యులుగా ఇస్లావత్ సైదులు, కే వెంకన్న, శ్రీనివాస్, ఈ సైదులు పి వెంకటేష్, బి కృష్ణ ఎండి ఇజహార్ ఏం ఉపేందర్ ఎన్నికయ్యారు ఎన్నికల ప్రక్రియ ముగిసినది పై అభ్యర్థులను ఎన్నికల అధికారి కొత్త వెంకటేశ్వరరావు నేడు పత్రికలకు విడుదల చేశారు.

# ఎన్ ఎన్ ఆర్ వెంకటపతి ట్రస్ట్ నగదు పురస్కారం

దేవరకొండ నీలగిరి వార్త

ఎన్ ఎన్ ఆర్ వెంకటపతి ట్రస్ట్ 34వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతిభ సాధించిన పద్మశాలి విద్యార్థులకు ఆదివారం నల్లగొండలోని పద్మశాలి భవన్లో నగదు పురస్కారాలను ఎన్ ఎన్ ఆర్ వెంకటపతి ట్రస్ట్ చైర్మన్ సిరిపోతు వెంకటపతి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ ట్రస్టు ద్వారా 34 సంవత్సరాలుగా పురస్కారాలను అందిస్తున్నామని తెలిపారు. ప్రతిభ కలిగిన విద్యార్థులు డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఉన్నత శిఖరాల వైపు ప్రగతి సాధించారని అందుకు తాను గర్వపడుతున్నానని తెలిపారు. భర్తను కోల్పోయి బతుకు భారంగా మారిన అనేక కుటుంబాలకు కుట్టు మిషన్లను సైతం అందించాలని తెలిపారు. పద్మశాలి విద్యార్థులు ప్రతిభ కలిగిన విద్యార్థులని వారిని ప్రోత్సహించడం కోసం తన తల్లి తండ్రి భార్య జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ వెంకటపతి సేవలను వెలకట్టలేవని తెలిపారు. నిస్వార్థ సేవతో ఆయన చేస్తున్నటువంటి గొప్ప కార్యక్రమాలను మాటల్లే చెప్పలేకపోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ ఆర్కే ఎంటర్ప్రైజెస్ వంగరి జానకిరాములు ,పంకజ్ యాదవ్ ,మిర్యాల యాదగిరి, దుదుకు లక్ష్మీనారాయణ, మిర్యాల సోమయ్య, సిహెచ్. రామకోటి, ఎస్. రాధాకృష్ణ, ఎస్. నగేష్, డాక్టర్ ఎస్. రవి ,చైతన్య, ఎస్ .సాయి, ప్రణవ్, ఎస్. లక్ష్మి, ఎస్. అనురాధ, తదితరులు పాల్గొన్నారు



# సనాతన ధర్మ పరిరక్షణ రౌండ్ టేబుల్ సమావేశం

## సెప్టెంబర్ నెల 7 వ తేదిన సూర్యాపేట లో హిందూ ధార్మిక సంఘాల ఆద్వర్యంలో నిర్వహణ యోగ గురువు బీరెల్లి చంద్రారెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సెప్టెంబర్ నెల 7 వ తేదిన సూర్యపేట నందు సనాతన ధర్మ పరిరక్షణ కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు స్వామిజిలు మౌన స్వామి, సత్యనారాయణలు మరియు సప్తరుషి యోగా కేంద్రం నిర్వాహకులు బీరెల్లి చంద్రారెడ్డి లు తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం నందు 50 మంది పీఠాధిపతులు, స్వామిజిలు పాల్గొంటారని, కాబట్టి ఈ సమావేశంలో సూర్యాపేట పట్టణ ప్రముఖులు, ఆద్యాత్మిక వేత్తలు, హిందూ బంధువులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భానుపురి ఉన్నత యోగ మండలి సూర్యాపేట దేవాలయాలు, ధార్మిక సంఘాలు, సప్తరుషి యోగా కేంద్రం నిర్వాహకులు బీరెల్లి చంద్రారెడ్డి ఆద్వర్యంలో భానుపురి ఉన్నత యోగా సాధన మండలి కార్యాలయం నందు జీవన యోగ శిక్షణ 15 రోజుల శిక్షణ కార్యక్రమం ఆదివారం నాడు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా స్వామి జి లు మౌనస్వామి, సత్యనారాయణలు హాజరై భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు.




# ప్రైవేట్ పాఠశాలల బంద్ ను వెనక్కితీసుకోవాలి బిఆర్ఎస్వి డిమాండ్

## బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మీడియా తో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సంఘం పర్మిషన్ లేకుండా నడుస్తున్న పాఠశాలను బంద్ చేయాలిని పర్మిషన్ వున్న పాఠశాలలు బంద్ కు పిలుపు నివ్వడం సరైన నిర్ణయం కాదని మా దృష్టికి మూడు రోజుల బంద్ అని వచ్చిందిని ఈ విధంగా బంద్ చేస్తే విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేయడంని మొదటి అసర్నమెంట్ పరీక్షలు జరిగే సమయంలో ఇలాంటి బంద్ ఏంటని వారు ప్రశ్నించారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పాఠశాల యజమాన్యం ఆలోచించాలని, ఒకవేళ వారు నిరసన తెలుపాలంటే పాఠశాలను బందు చేయకుండా పాఠశాల వద్ద నిరసన కార్యక్రమం చేయాలన్నారు అనుమతులేని పాఠశాలల వివరాలను టిఆర్ఎస్వి మద్దతుతో స్థానిక విద్యాధికారికి ఇంతకుముందే ఫిర్యాదు చేయడం జరిగిందని గుర్తు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు కాయా కష్టం చేసి వేలాది ఫీజులు కడుతూ పిల్లల భవిష్యత్తు బాగుండాలని పాఠశాలకు పంపిస్తే ఈ విధంగా బంద్ ల పేరుతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును పరిస్థితి ఏంటన్నారు ఈ బందును వెంటనే వెనక్కి తీసుకోకపోతే టిఆర్ఎస్వి పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో నాయకులు తుమ్మల దిలీప్ మహమ్మద్ పర్వేజ్ లింగం రాకేష్ శివలు తదితరులు ఉన్నారు.



# మీరు 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి మేము 18 నెలల్లో చేసిన అభివృద్ధిపై రాజన్న గుడి వద్ద చర్చకు సిద్ధమా?

- బిఆర్ఎస్ నాయకుల మాటలను కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం..
- వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకుల సమావేశం



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నిరుపేదల పెన్నిధి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు 144 ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేస్తే బిఆర్ఎస్ నాయకులకు కండ్లు మండుతున్నట్లు అనిపిస్తుంది బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి ఇష్టం వచ్చినట్లు మాట్లాడదామంటే చూస్తూ ఊరుకునే వారు ఎవరూ లేరు శనివారం రోజున మొదటి విడుత విడుదల భాగంగా 144 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేయడం జరిగింది రెండవ విడత 600 పైచిలుకు మూడవ విడత మిగతా లబ్ధిదారులకు అందజేయడం జరుగు తుంది మున్సిపల్ వివిధ దరఖాస్తులు పరిశీలిస్తే సుమారు 2000 పై చిలుకు లబ్ధిదారులకు ఇల్లు లేవని తెలిసింది. అందరికీ తప్పకుండా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుంది గత పది సంవత్సరాల లో మీ ప్రభుత్వ హయాంలో ఇల్లు ఇచ్చి ఉంటే నేడు ఇంతమంది లబ్ధిదారులు ఉండేవారు కాదు కదా పార్టీలకు అతీతంగా శనివారం రోజున పట్టాలు అందజేయడం జరిగింది నిరుపేదలకు ఇల్లు లేని వారికి అడుగుజాడ లేని వారికి పట్టాలు పంపిణీ దళిత బంధు బీసీ బందు పేరున దోచుకొని సగం సగం పైసలు పంచుకున్న మాట వాస్తవం కాదా..బిఆర్ఎస్ వారు మాట్లాడిన మాటలు నిన్నటి రోజు ఇండ్లు తీసుకున్న లబ్ధిదారులు వింటే వీళ్ళని వారే కొడతారు మా నాయకుడు కాలికి బట్ట కట్టుకొని నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని తిరిగి అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూస్తూ ఊరుకోలేక కళ్ళు మండి కడుపు ఉబ్బి కేవలం వల్ల ఉనికి కోసమే మాట్లాడుతున్నారు బిఆర్ఎస్ వారు అధికారం కూల్పోయిన బాధలో ఉనికిని కోల్పోయి మతిభ్రమించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ప్రజలు పట్టించుకోవడం లేదని వాట్సాప్ లో ఉండే ప్రయత్నం చేస్తున్నారు గత పది సంవత్సరాల లో లబ్ధిదారులు చెప్పులు అరిగేలా తిరిగినా కానీ ఒక్క ఇల్లు కట్టించిన దాఖలాలు లేవు అగ్రవర్ణాల పాదాల కింద నలిగిన వేములవాడ నియోజకవర్గన్ని మా నాయకుడు ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారు బిఆర్ఎస్ నాయకులు కావాలని అభివృద్ధికి మోకాళ్ళ అడ్డుపెడుతున్నారు మన గుడి వెడల్పు చేస్తే అదే తంతు రోడ్డు విస్తరణ చేస్తే అదే తంతు బ్రిడ్జి నిర్మాణాలకు చేస్తే అదే తంతు కేవలం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని ఎజెండాగా టిఆర్ఎస్ వారు ముందుకు పోతున్నారు.

10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం పదిమందికి కూడా ఇల్లు ఇవ్వలేని నీచమైన చరిత్ర మీది మా నాయకుడు 150 కోట్లతో వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాడు 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టడం జరిగింది నిన్నటి రోజు రోడ్డు వెడల్పులో భాగంగా కూల్చేసిన మట్టి తీయడానికి ఎవరైనా 22 లక్షలతో టెండర్ ప్రక్రియ పూర్తవుతుంది మీ ప్రభుత్వ హయాంలో పిల్లర్లు వేసి వదిలేసారే కానీ ఎందుకు ఇలా నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయారు ఇది కాదా మీ అసమర్ధతకు నిదర్శనం నిన్నటి రోజు ఇళ్ల పట్టాలు పొందిన చాలామంది మహిళా కళ్ళు ఆనంద భాషాపాలతో ఉప్పొంగిపోయారు వెనుకబడిన వేములవాడను ముందుకు తీసుకెళు _న్నాడు.. ఇది చూసి ఓర్వలైకే కొందరు చోటామోటా నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు బిఆర్ఎస్ వారు మాట్లాడిన మాటలు చూస్తేనే స్పష్టంగా అర్థమవుతుంది వారికి పేద ప్రజలు అంటే అంత చులకననా.?మీరు అభివృద్ధి చేయలేరు కాబట్టే మీ నాయకుడిని జర్మనీకి పంపారు ఒక బీసీ నాయకుడు అనునిత్యం ప్రజల్లో ఉండి ప్రజాసేవ చేస్తే చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారు..

మా నాయకుడు స్థానికుడు ప్రజల మధ్య ఉంటున్నారు గత పది సంవత్సరాలలో ఎప్పుడైనా గత ఎమ్మెల్యే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉన్నాడా ఎమ్మెల్యే క్యాంపు వచ్చి ఎవరైనా సమస్యలు చెప్పుకోవడానికి పేద ప్రజలకు అందుబాటులోనే ఉంటుంది. గతంలో కేటీఆర్ కెసిఆర్ ఇతర మంత్రులు వస్తే ప్రతిపక్ష నాయకుల్ని అరెస్టు చేసి జైల్లో వేశారు కానీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రులు మంత్రులు ఎన్నిసార్లు వచ్చిన ఒక్క నాయకుడైన అక్రమంగా అరెస్టు చేశామా మీకు ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యేకి ఎక్కడైనా చెప్పుకునే వేషులు బాటు ప్రజా ప్రభుత్వంలో ఉంది.మీరూ ఇలాగే మాట్లాడితే రానున్న రోజుల్లో ప్రజల నుంచి చీత్కారాలు ఇంకా ఎదుర్కోవాల్సి వస్తుంది జాగ్రత్త అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు కూరగాయల కొమురయ్య బింగి మహేష్ తూము మధు పుల్కం రాజు ఇప్పపుల అజయ్ నామాల లక్ష్మీరాజాం కట్కూరి శ్రీనివాస్ నాగుల విష్ణు అన్నారం శ్రీనివాస్ వంగల శ్రీనివాస్ సిరిగిరి శ్రీకాంత్ కోయల్ కర్ మస్తాన్ కోలాకాని రాజు కొక్కుల బాలు అక్కనపల్లి నరేష్ తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

## 200 మందికి ఉచితంగా పరీక్షలు మందులు అందజేత

## 20 మందికి కంటి శాస్త్ర చికిత్సలు గుర్తింపు

## ఉచిత వైద్య శిబిర దాత తాటికొండ రిత్విక్ రెడ్డి

## సద్వినియోగం చేసుకోవాలి నల్ల మాద నారాయణరెడ్డి

దేవరకొండ నీలగిరి వార్త

లయన్స్ క్లబ్ ఉచిత వైద్య సేవలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ నల్ల మాద నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం ముదిగొండ ప్రాథమిక పాఠశాలలో ముదిగొండ గ్రామానికి చెందిన టివిఎన్ రెడ్డి కుమారుడు రుత్విక్ రెడ్డి ఆర్థిక సాయంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలకు సహకారం అందించిన వారిని లయన్స్ క్లబ్ ఎప్పుడు గుర్తించుకుంటుందని తెలిపారు. దాతల సహకారం అందిస్తే గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా టీవీఎన్ రెడ్డి కుటుంబ సభ్యులను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీవీ యాన్ రెడ్డి, లయన్ ప్రధాన కార్యదర్శి లక్కమారపు మల్లయ్య , కోశాధికారి కొండూరు ఆంజనేయులు, జెడ్ సి వనం శ్రీనివాసులు, చైర్మన్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ . రాముచౌహన్, కో చైర్మన్ తిప్పర్తి రుక్మారెడ్డి , లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# స్నేహమేరా జీవితం.... స్నేహమేరా శాశ్వతం....

## ఘనంగా సిద్ధార్థ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## స్నేహితుల దినోత్సవం రోజున కలిసిన పూర్వ విద్యార్థులు

నీలగిరి వార్త, సూర్యాపేట:

జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో1989- 90 విద్యా సంవత్సరపు ఎస్ఎస్ సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఆ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా ఆత్మీయంగా పలకరించుకొని భావోద్వేగానికి లోనయ్యారు. స్నేహితుల దినోత్సవం రోజున ఒక చోట చేరి సందడి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మద్రు హనుమంతరావును ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుకున్న నాటి విద్యార్థులంతా నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనంద వ్యక్తం చేశారు. ఎంతో మంది విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు సిద్ధార్థ హై స్కూల్ పునాది వేసిందన్నారు. నాటి విద్యార్థులు మాట్లాడుతూ తాము 2013లో మొదటిసారిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించామన్నారు. మరలా 12 సంవత్సరాల తర్వాత స్నేహితుల దినోత్సవం రోజున తామంత ఒకచోట కలుసుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈ వేడుకలలో భాగంగా నాటి విద్యార్థులంతా కలిసి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రాధిక, శిరీష, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, హనుమంతరావు, విజయకృష్ణ, మంజుల, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.




# వికలాంగుల పెన్షన్ పెంచాలి

## బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 03

మునగాల: తెలంగాణరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చినహామీప్రకారం వికలాం గులకు, వృద్ధులకు, వితంతువులకు, వంటరి స్త్రీలకు, దివ్యాంగులకు పింఛను పెంచాలని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆదివారం ఆయన మునగాలలో సమావేశంలో మాట్లాడుతూ, వికలాంగులు దివ్యంగులైనవారు ప్రభుత్వం ఇచ్చే పింఛను సరిపోక పలు రకాలుగా ఇబ్బందులు పడుతు న్నారని ఇప్పటికైనా ప్రభుత్వం వారి పట్ల కనికరం చూపించాలని ఎంతోమంది దివ్యాం గులు వికలాంగులు పింఛన్ పెంచాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు ప్రభుత్వం తక్షణమే వికలాంగులు దివ్యాంగుల పింఛన్ పెంచాలని డిమాండ్ చేశారు

